## ఆత్మసంభంధమైన కట్టడపురాయి నెం: 126

# ప్రేమ దానిని చేస్తుంది

## (Love will do it)

రోమా 5:5, "..... పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది. దేవుని యొక్క ప్రవక్త దీనిని గూర్చి ఏమి చెప్పి యున్నాడో విందాము:

ఆ దేవుని యొక్క ప్రేమ నీ హృదయములో మ్రోగుచున్నది. మరియు నీవు మరణములో నుండి జీవమునకు దాటియున్నావని ఎరుగుదువు (యోహాను 5:24). నీవు ప్రతి ఒక్కరిని ప్రేమిస్తావు, మరియు పూర్తి ప్రపంచము నీకు భిన్నముగా మారియున్నదిబీ మరియు అక్కడే ఆమె లంగరు వేయబడియున్నది. సంతోషముగా యుండి ముందుకు సాగుము; దేవునికి మహిమ! నిన్ను ఏదియూ చుట్టూ తిపనీయవద్దు. ఓ, నీవు తప్పక బయటకు వెళ్ళి చల్లబడతావు. కొంచెము కుదవబడతావు; కాని దేవుని యొక్క సంతానము (విత్తనము) నమ్మకముగా నిలిచియుంటుంది (1 యోహాను 3:9-40), బైబిలు చెప్పింది, "మనము నమ్మదగని వారమైనను, ఆయన నమ్మదగినవాడుగాయుండును. ఆయన నమ్మదగిన వాడు; ఆయన నమ్మకముగా నిలబడతాడు". (2తిమోతి 2:11-13), (1)

వినండి, మొదటగా నీవు దేవుని యొక్క ఆత్మ ద్వారా తిరిగి జన్మించాలి. (యోహాను 3:3) నీవు అలాగు జన్మించనియెడల, నీవు ఎన్నడూ దేవుని యొక్క వాక్యమును గ్రహించలేవు. దేవుడు ఆరీతిగా చెప్పియున్నాడు. దేవుడన్నాడు, "నేను ఈ బైబిలును జ్ఞానముగల వారి నుండి తెలివిగల వారి నుండి దాచిపెట్టి, దానిని నమ్మే పసిబాలురులకు దానిని బయలుపర్చుతాను". " (మత్తయి 11:25). నీవు దేవుని నుండి ఏదైనా పొందగోరినట్లైతే, కేవలము నీవు ఒక బాలుడువుగా యుండుము. యేసుతో ప్రేమలో పడుము.

బైబిలును, నీవు వరుసల మధ్య చదవాలి, ఏలయనగా కేవలము మాటను మాత్రమే చదివే వారినుండి, దేవుడు దానిని దాచియున్నాడు. నేను లేఖనమును ఉదహరించుచున్నాను. అదేమనగా జ్ఞానులకు మరియు వివేకముగల వారికి ఆయన

దానిని మరుగుపరచి నేర్చుకొనే పసిబాలురకు దానిని బయలుపర్చుచున్నాడు (1కొరింథీ 3:1-2), బైబిలును ఎల్లప్పుడు చదివేవారందరూ "ఆమెన్". చెప్పండి. అప్పుడు అది తన్ను తాను తగ్గించుకొను బిడ్డయైయున్నాడు. పైకి ఉబ్బిపోయేవాడు కాదు, కాని దీనుడుగా యుండుము, మరియు చెప్పు, 'ప్రభువా, నేను దానిని నమ్ముతాను". (2)

సోదరుడా, అదే ఋజువై యున్నది; నీవు మరణము లోనుండి జీవములోనికి దాటియున్నాము (యోహాను 5:24). మరియు నీవు ఒకప్పుడు చేసిన కార్యములన్నియు గతించియున్నది, ఏలయనగా యేసుక్రీస్తు యొక్క జీవము పరిశుద్ధాత్మలోనికి యుంచి యున్నది. నిన్ను ఒక నూతన సృష్టగా నియంత్రణ చేయుచున్నాడు (2కొరింథీ. 5:17) ఒక్కసారి నీవు శుద్ధిచేయబడిన తరువాత, నీవు భూమి మీద జీవించినంత కాలము. ఇక ఎంతమాత్రము పాపపు కొర్కె నీకు యుండదు (హెబ్రీ 10:2).

కాబట్టి నీవు ఎడతెగకుండా పైకి క్రిందకు పడిపోతూ బలహీనముగా యున్నటైతే. గుర్తుంచుకో, నీవు దాని యొక్క మానసిక ఆలోచనను కలిగియున్నావు. కాని ఎన్నడూ తిరిగి జన్మించిన అనుభవమును పొందలేదు. ఈ మానసికమైన వేధాంతము యొక్క స్థానమును, దీనత్వము, దయాళుత్వము మరియు సహనము తీసుకొన్నప్పుడు... ఓ, నీవంటావు, "ఇక్కడ వినండి, నేను బైబిలు చదువుతాను. నేను మా కాపరి యొక్క బైబిలు పాఠములు తీసుకొంటాను",

అవును, దయ్యము కూడా దానిని చేస్తుంది. నీవు ఎన్నడైనా ఎరిగియున్న దయ్యమునకు దాని గురించి బాగా తెలుసు. అది నిజము. కాని అక్కడ ఒక విషయమున్నది; వాడు పరిశుద్ధాత్మను పొందలేదు. నీవు పొందగలవు. అది నిజము, కాబట్టి అతడు నీ యొద్దకు రాలేనంతకాలము... ఏలయనగా మీరు మృతి చెందితిరి, మరియు మీ జీవము దేవునిలో దాచబడి, పరిశుద్ధాత్మ ద్వారా ముద్రించబడియున్నది (కొలస్సీ 3:1-4). వాడు (నీపాత స్వభావము, తె॥ త॥ దారుడు) నిన్ను ఎలా చేరుకొనగలదు? మొదటి కార్యము ఏమనగా, ఎఎనీవు మృతి చెందియున్నావు. ఒక చనిపోయిన వ్యక్తి ఎన్నడైనా అబద్ధమును చెప్పుట నీవు ఎన్నడైనా విన్నావా? ఒక మృతిచెందిన వ్యక్తి ఎన్నడైనా నీతో తిరిగి వాదించుటను నీవు విన్నావా? సమాధిపెట్టె యొద్ద నిలబడి రాత్రంతా నీవు అతనితో వాదించు, అతడు ఎన్నడూ ఒక మాట మాట్లాడడు. ఎందుకు? అతడు చనిపోయాడు (గలతీ 2:19-20).

మీరు పాపము విషయమై మృతులుగా యెంచుకొనుడి (రోమా 6:5-11), మీ జీవము క్రీస్తుద్వారా దాచబడి, పరిశుద్ధాత్మ ద్వారా ముద్రించబడియున్నది. వాడు ఎన్నడైనా నీలోనికి వచ్చే ఒకే మార్గము, నీవు ఎలా కడుగబడి దాని గుండా వచ్చావో, వాడును అదే మార్గముగుండా రావాలి (ఎఫెసీ 5:26), మరియు నీవు పొందిన అదే ఆత్మను పొందాలి, మరియు అప్పుడు వాడు నీ సోదరుడవుతాడు. చూడండి? కాబట్టి వాడు నిన్ను పట్టుకొనలేదు. మొదటి స్థానములో నీవు ఎన్నడూ క్రీస్తులోనికి వచ్చియుండలేదు. నీవు ఒక స్థానమునకు వచ్చి, ఇలా అంటావు, "బాగుంది, బ్రెన్హాం సోదరుడా, దాని నుండి ప్రభువు ఎన్నడూ నన్ను శుద్ధి చేయలేదని నీవు అంటావు". ఒక దాని నుండి ఆయన నిన్ను శుద్ధిచేసినట్లైతే, దానిలోని అంతటిని ఆయన శుద్ధిచేస్తాడు (హెబ్రీ 10:10,14,13:12). ఆయన నీపూర్తి ఆత్మను, శరీరమును, మనస్సును తీసుకొంటాడు (1థెస్స 5:23:24) అది సత్యము, సోదరుడా, మోసగించబడవద్దు. ఎ కాబట్టి నీవు ఎడతెగకుండా ఎత్తు పల్లముల మీద యున్నట్లైతే, గుర్తుంచుకో సోదరుడా, నీవు ఎన్నడూ ఇంకనూ యేసుక్రీస్తు లోనికి వచ్చియుండలేదు.

బైబిలు చెప్పియున్నది, "లోకమును గాని, లోకములో యున్న వాటినిగాని ప్రేమించకుడి". మీరు లోకమును ప్రేమించినట్లైతే, దేవుని ప్రేమ కనీసము నీలో లేదు... (యోహాను 2:15-17), నీవు కేవలము ఉద్రేకపూర్వకముగా, మానసికముగా తయారుచేసుకొన్న ఒక సంఘత్వము, అది నీకు నేర్పింపబడి ఒక రకమైన వేధాంతమై యున్నది, కాని నీవు ఎన్నడూ నీ జీవితము లో ముఖాముఖిగా యేసుక్రీస్తును కలుసుకొని యుండలేదు, మరియు తిరిగి జన్మించలేదు. ఏలయనగా నీవు ఒక్కసారి క్రీస్తుతో ప్రేమలో పడగానే, లోకము అక్కడే శాశ్వతముగా (నిత్యత్వమంతటి గుండా, తె॥త॥ దారుడు) చనిపోతుంది.

ఏలయనగా నీ విమోచనా దినము వరకు, నీవు పరిశుద్ధాత్మ ద్వారా ముద్రించబడి యున్నావు. మరియు నీవు మృతిచెంది యున్నావు. మరియు నీ జీవము క్రీస్తుద్వారా దేవునిలో దాచబడియున్నది, మరియు పరిశుద్ధాత్మ ద్వారా ముద్రించబడి యున్నావు (ఎఫెసీ. 4:30). నీ గమ్యము తిన్నగా అప్పుడే నిర్ణయించ బడినది. నీవు పరిశుద్ధాత్మతో ముద్రించబడినపుడు. (3)

మంచితనమనగా ఏమిటో అనేకసార్లు మనము దానిమీదా కలగలుపై పోయాము. కనికరము చూపుట, దయపై మనము కలగలుపైపోయాము. దయ

కొరకు ఒక్క క్షణము . దీనిని గమనించండి. యేసుక్రీస్తు దయగలవాడై నిశ్చయముగా ఆయన దయగలవాడైయున్నాడు. ఇప్పుడు, ఆయన బెతెస్థ కోనేరు యొద్దకు వెళ్ళాడు, మరియు అక్కడ జననమూహములున్నారు. ఒక జన సమూహమును చేయుటకు రెండువేల మందిని తీసుకొంటుంది. కాబట్టి అక్కడ నీళ్ళు కదిలించబడుట కొరకు గొప్ప జనసమూహములుగా ప్రజలు అక్కడయున్నారు, కుంటివారు, గ్రుడ్డివారు, ఎండిపోయినవారు, కదలలేనివారున్నారు.. యేసు ఆ జనసమూహములలోని ప్రజల గుండా చుట్టూచూశాడు. ఆయన అక్కడ ఒక మనిషిని కనుగొన్నాడు. సరే, అతడు కుంటివాడు కాదు. అతడన్నాడు “నేను కోనేరులోనికి దిగుచుండగా, మరొకడు నాకు ముందుగా దిగుచున్నాడు”. (యోహాను 5:1-15).

ముప్పది ఎనిమిది సంవత్సరముల నుండి అతడు వ్యాధిని కలిగియున్నాడు; అది “అతనిని చంపలేకపోవుచుండెను. బహుశా అది క్షయవ్యాధి, లేక శుక్రాశయ పిండ గ్రంధి వ్యాధి లేక మరేదో, అది ఒక మానసికమైన వ్యాధియైయున్నది. అతడు తన పరుపై పరుండి యుండెను. యేసు అతనిని స్వస్థపర్చి అక్కడ నుండి నడిచివెళ్ళి పోయాడు, ఎండిపోయిన వారిని, కుంటివారిని, గుడ్డివారిని, చలించనివారిని, (అది నిజమేనా?), విడిచివెళ్ళి పోయెను, మరియు ఇంకను దయగలవాడు, ఒక దయగల రక్షకుడు.

వారు ఆయనను 19వ వచనములో దానిని గూర్చి అడిగినపుడు ఆయన ఏమి చెప్పి యున్నాడో గమనించారా? ఆయన అన్నాడు. ‘కాబట్టి యేసు వారికి ఇట్లు ప్రత్యుత్తరమిచ్చెను తండ్రి యేది చేయుట కుమారుడు చూచునో, అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరదు; ఆయన వేటిని చేయునో, వాటిని కుమారుడును అలాగే చేయును” (యోహాను 5:19-20) జాలిపడుట అనగా దేవుని చిత్తమును చేయుట, మరియు అదియే ఒక నిజ క్రైస్తవుని యొక్క కనికరమైయున్నది, అదియే దేవుని యొక్క చిత్తమును చేయుట. ప్రేమవలె, మనము ప్రేమను ఉపయోగించుటకు ప్రయత్నిస్తాము. దేవుని ప్రేమ, మనము మానవ ప్రేమతో చేసినట్లుగానే, నీవు నీ యొక్క భార్యతో చేసినట్లుగా నీవు దేవునితో ప్రేమలో పడుటలేదు. నీవు నీ భర్తతో చేసినట్లుగా, నీవు దేవునితో ప్రేమలో పడుటలేదు, లేక నీ బాల్య స్నేహితుడు, బాల్య స్నేహితురాలు. గ్రీకు మాటలు సహితము భిన్నముగా యున్నాయి. వాటిలో ఒకటి

ఫిలియో ప్రేమ, అది నీవు నీ భార్య పట్ల కలిగియున్న ప్రేమ. ఆవిధమైన ప్రేమ ఎఎఅనూమచేత ఒక మనిషిని చంపునట్లుచేస్తుంది.... కాని దేవుని ప్రేమ (అగాపే ప్రేమ), అది దైవిక ప్రేమ, ఆ మనిషిని చంపుటకు బదులుగా, అతని పాప భుయిష్టమైన ఆత్మ కొరకు నిన్ను ప్రార్ధించునట్లు చేస్తుంది. అది సత్యము. అది ఎంత భేధముగా యున్నదో.

మానవ పధార్థము క్రైస్తవునితో కలగలుపగుటను మనము చూస్తాము, దైవిక ప్రేమ, మరియు అప్పుడు దాని నుండి మనము ఒక గందరగోళమును పొందుతాము. మనకు తెలిసినదల్లా, అంగుళములు, అడుగులు, మైళ్ళు, గ్రాములు, కిలోలు అంతవరకేబీ మనము ఎరిగియున్నది అంతవరకే. మనము కాలములో యున్న ప్రజలము, కాని దేవుడు నిత్యుడైయున్నాడుబీ ఆయనకు అంగుళములు లేవు, మైళ్ళు లేవు, నిన్న లేదు, రేపులేదు, అదంతయూ ఆయనతో నిత్యత్వమైయున్నది. మరియు మనము దేవుని యొక్క అనంతమైన మనసును, మనయొక్క చిన్న పరిమితిగల మనస్సులోనికి తెచ్చుటకు ప్రయత్నము చేస్తాము. మరియు, ఓ, మనము సరిగ్గా కలగలుపై పోయాము. కాబట్టి దానిని చేయుటకు శ్రేష్ఠమైన కార్యమేమనగా, ఆయన యొక్క వాక్యమును చదువుటయే, మరియు గుర్తుంచుకో, ఆయన వాక్యము దానితో అది విభేదించదు. (4)

కాబట్టి ఆయన ఏమి చేశాడో నీకు తెలుసా? ఇప్పుడు, అనేకులు సమ్మతించరని నాకు తెలుసు. అది నాయొక్క సొంత ఆలోచనయైయున్నది. బైబిలు ఒక సహజాతీతమైన గ్రంధమైయున్నది. అది పాఠశాలలనుండి, వేదాంత పండితుల నుండి రాయబడి యున్నట్లుగా వ్రాయబడినది. మీలో ఎంతమందికి అది తెలుసు? యేసు దేవునికి కృతజ్ఞత చెల్లించాడు. ‘ ఆయన అన్నాడు. “తండ్రీ, జ్ఞానముగల వారినుండి మరియు వివేకము గల వారినుండి నీవు ఈ సంగతులను మరుగుపరచి, నేర్చుకొను పసిబాలురకు బయలు పర్చినందుకు నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను”.

అది ఒక ప్రేమ గ్రంధమైయున్నది. దేవుని యొక్క ప్రేమ, మానవ హృదయములోనికి వచ్చినప్పుడు, అప్పుడు నీవు దేవునితో ప్రేమలో పడతావు. అప్పుడు ఆయన తన్ను తాను బయలుపర్చుకొంటాడు (యోహాను 14:21). బైబిలు,

బైబిలు అనువాదము యొక్క భావము స్వయముగా దేవుడేయై యున్నాడు, ఆయన యొక్క వాగ్దానములలో అనువదించబడ్డాడు. అయితే బైబిలు వరుసల మధ్య వ్రాయబడి యున్నది.

ఇప్పుడు నాభార్యవలె, ప్రపంచమంతటిలోనే ఆమె ఒక అత్యంత అద్భుతమైన స్త్రీయై యున్నది, మరియు నేను నిజముగా ఆమెను ప్రేమిస్తాను. ఆమె నన్ను ప్రేమిస్తుంది. కాబట్టి నేను ఇంటి నుండి దూరముగా యున్నప్పుడు, ఆమె ఈలాగు నాకు ఉత్తరం వ్రాస్తుంది. ఇలా అంటుంది, "ప్రియమైన బిల్, ఈ రాత్రి నేను పిల్లలను నిద్రపుచ్చి యున్నాను. నేను స్నానము చేసియున్నాను". ఆమె చేసిన దంతయూ వ్రాస్తుంది. ఇప్పుడు, ఆమె దానిని ఉత్తరం. మీద వ్రాస్తుంది. కాని మీరు చూడండి. నేను ఆమెను ఎంతో ప్రేమిస్తాను, మరియు మేము ఎంతగానో ఒక్కటిగా యున్నాము, చివరకు నేను ఆ వరుసల మధ్య చదువగలను. ఆమె ఏమి చెప్పగోరుచున్నదో, ఆమె దానిని నాకు చెప్పినా లేక చెప్పకపోయినా, నాకు తెలుసు. చూడండి, ఆమె భావము ఏమిటో నాకు తెలుసు, ఏలయనగా అది ఆమె కొరకైన నా ప్రేమ, మరియు నా గ్రహింపుయై యున్నది.

మంచిది. ఆ విధానములోనే బైబిలు వ్రాయబడియున్నది. చూడండి? విధ్యాభ్యాసము తిన్నగా దాని పైనుండి వెళ్ళిపోతుంది. వారు దానిని ఎన్నడూ పొందలేరు. చూడండి? నీవు తప్పక ఆయనతో, వాక్యముతో ప్రేమలో పడి, ఆయనను ఎరుగవలసియున్నావు (యోహాను 17:3). (5)

ఇప్పుడు, కొన్నిసార్లు ప్రజలు ఎక్కువుగా చదివి ఎంతో ముందుకు వెళ్ళుటకు ప్రయత్నిస్తారని నేను ఒప్పుకొంటాను, మరియు ఎంతో ఎక్కువగా ఆలోచించుటకు ప్రయత్నము చేసారు. కొన్నిసార్లు ప్రభువును గూర్చి చదువుటద్వారా అలాంటి కార్యముల ద్వారా, మానసికముగా బ్రద్దలైపోతారు. నీవు తప్పక మానివేయాలి. నీవు చేయవలసిన ఒకే కార్యము ఏమనగా, ఆయనతో ప్రేమలో పడుము మరియు తిన్నగా ఆయనను ప్రేమిస్తూ ముందుకు సాగుము. ఆమెన్. అది దేనిలోనికో నెట్టుకొని వెళ్ళుట కాదు లేక నీవు, దానిని ఏదో నీవు చేసుకొనుటకాదు; కేవలము ముందుకు వెళ్ళుము మరియు దేవుడు కోరుకొన్న విధానములో ఆయన నిన్ను వాడుకొననిమ్ము. కేవలము నిన్ను నీవు ఆయనకు లోపర్చుకొనుము, నిన్ను నీవు అప్పగించుకొని ముందుకు సాగుము, సంతోషముగా, ఆనందించుచూ, పాటలుపాడుము (సామెతలు 8:17), (6)

అది దేవునితో ఆ విధానము లోనేయున్నది. మనము ఏదో వారపత్రిక కోణములో, ఏదో వేదాంతపరమైన కోణములో మనము చదువబోవుటలేదు. అయితే ఆయనతో ప్రేమలో పడుము. వంగి నిజముగా ఆయనను హృదయములోనికి తీసుకొనుము. పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములో కుమ్మరించబడి యున్నది. (రోమా 5:3-5), అప్పుడు బైబిలును చదువుము తిన్నగా వరుసల మధ్యలో నుండి అది బయటకు వచ్చుటను నీవు చూస్తావు. చూడండి. ఆయన ఏమి చెప్పుచున్నాడో నీకు తెలుసు. వాక్యములో తిన్నగా ఆయన బయటకు ఎన్నడూ దానిని చెప్పలేదు.

ఇప్పుడు, ఎవ్వరునూ నా భార్యయొక్క ఉత్తరమును ఆరీతిగా చదువలేదు. ఏలయనగా నేను ఆ మార్గములో ఆమెను ప్రేమించాను. చూడండి? మరియు ఆ మార్గములోనే ఆమె నాకు " వ్రాస్తుంది. ఆ మార్గములోనే దేవుడు నీకును వ్రాస్తాడు. అది వరుసల మధ్యయున్నది. నీవు దానిని చదువుతావు, (7)

కానీ, నీవు వరుసల మధ్య చదువుతున్నట్లైతే, మరియు దేనినో చెప్పుటకు ప్రయత్నము. చేయుచున్నట్లైతే, ఆ వరుసలు ఏమీ చెప్పుచున్నవో, ఆ వరుసల మధ్యలో ఏదో భిన్నమైనది చెప్పినట్లైతే, అప్పుడు అది తప్పుయైయున్నది. అది దాని యొక్క మార్గమంతటిగుండా అది తప్పక దానితో సమ్మతించవలసియున్నది. (8)

నీ సంఘములో నీవు ఒక నిజమైన విశేషమైన వ్యక్తివిగా యుండగోరుచున్నటైతే, నీవు ఎక్కడ ఏ సంఘములోనికి వెళ్ళినప్పటికి, నీవు నీ హృదయమంతటితో దేవునితో ప్రేమలోపడుము (మత్తయి 22:34-40), మరియు నీవు దానిని చేసినపుడు, నీవు నీయొక్క సంఘములోని ప్రతి సభ్యునితో, మరియు నీ యొక్క హృదయమంతటితో ఇతర సంఘములోని ప్రతి వ్యక్తితో ప్రేమలో పడతావు.

ఇప్పుడు, నీవు దాని విషయములో అబద్దమాడలేవు. ఇప్పుడు, దానిని గూర్చి ప్రజలు ఎరిగియున్నది ఒకటున్నది. నేను నా కూటముల యొక్క విజయము కొరకు నేను ఏదైనా త్యాగము చేసి ఇవ్వగలిగినటైతే, భూసంభంధముగా మాట్లాడుచున్నాను. నేను నిజముగా ప్రజలను ప్రేమిస్తానని, నేను కేవలము వారిని ప్రేమిస్తానని, మరియు ప్రజలు దాని పట్ల స్పృహ కలిగియున్నారని ఎరుగుటయే. మరియు అది వారికి తెలుసు. నీవు దాని మీద వారిని వెర్రివారిగా చేయలేవు.

సరిగ్గా క్రైస్తవ్యమువలె, నీవు ఒక క్రైస్తవునివలె నటించగోరినట్లైతే, నీవు ఎన్నడూ దాని నుండి ముందు వెళ్ళలేదు. లేదండి, అది తప్పక అక్కడ యుండవలసియున్నది. అది అంతవరకే ప్రేమ దానిని చేస్తుంది (1తిమోతి 1:3-5) (9)

తన భార్య కాన్సర్‌తో చనిపోవుటకు సిద్ధముగాయున్న ఒక మనిషిని గూర్చి దేవుని " యొక్క ప్రవక్త మాట్లాడి యున్నాడు. దేవుడు ఆమెను బాగుచేస్తాడని ఆయన ఎరిగి యుండెను. ఎఅతని భార్యను దేవుడు స్వస్థపరిచినట్లైతే, ఆ బాలుని కూడా దేవుడు బాగుచేయగలడు. అది ఒక విధమైన వీడని పట్టుదలలోనికి దానిని నెట్టుతుంది. చూడండి? నీవు తప్పక రావాలి. మరియు నీవు వీడని పట్టుదలలోనికి వెళ్ళినపుడు, అప్పుడు దేవుడు నీ ప్రార్ధన వినబోవుచున్నాడు. అయితే నీవు మందమతిగా యున్నటైతే, ఆయన దానిని చేస్తాడో లేక లేదో, అని నీవు లెక్క లేని స్థితిలో యున్నట్లైతే, సరే అప్పుడు అది భిన్నముగాయుంటుంది. నీవంటావు, నేను చేశానని, అయితే దానిని చేయుటకు వీడని పట్టుదల కావాలి.

మనము పట్టుదలను కలిగియుండక పోవుటకు కారణమేమనగా, అది ప్రేమ హీనతయైయున్నది. (మత్తాయి 24:12). అని నేను నమ్ముతాను, దేవుని యొక్క ప్రేమ లోపించుట తె?ఈందారుడు, దేవుని యొక్క ప్రేమ పట్టుదలను కలిగిస్తుందని నేను నమ్ముతాను. దేవుడు నీలోయున్నట్లైతే, నీలో ఆనవాలు యున్నటైతే, వారుయున్నట్లుగా ప్రజలు పాపములో మునిగి తేలుతున్నప్పుడు, నీవు ఈ కాలము యొక్క పరిస్థితులను చూసినపుడు, అది నిన్ను పట్టుదలలోనికి నెట్టుతుంది. అది దానిని చేస్తుందని నేను నమ్ముతాను.

ఇప్పుడు, గలతీ 5:6 లో వాక్యము తేటగా వివరిస్తుంది. అదే విశ్వాసము, ప్రేమ ద్వారా పని చేస్తుంది, చూడండి? విశ్వాసము ప్రేమ ద్వారా పనిచేస్తుంది. మరియు ఆ విధానములో నీవు విశ్వాసమును కలిగియుండ గలవు. మొదట ప్రేమను కలిగియుండుట ద్వారా కారణము నిజానికి, విశ్వాసమే ప్రేమ యొక్క ప్రేరేపితమై యున్నది. ప్రోత్సాహపర్చునది, అదే ఖచ్చితముగా విశ్వాసమంటే, అది ప్రేమకు ఒక ప్రేరేపణయై యున్నది. ఇప్పుడు, నీవు ప్రేమను కలిగియుండక పోయినట్లైతే, నీవు విశ్వాసమును కలిగియుండలేవు.

నీవు ఆమెను ప్రేమించకుండా నీ భార్యయందు నీవు ఎలా విశ్వాసమును కలిగియుంటావు? అది ఫిలియె ప్రేమ (శరీరప్రేమ). ఇప్పుడు, దేవునికి దైవిక ప్రేమ గురించి ఎలావుంది? నీవు దేవునిని ప్రేమించకుండా అది ఎలా యుడగలదు? నీవు నీ యొక్క భార్యను ప్రేమిస్తున్నావని నీవు ఎన్నడూ ఆమెకు చెప్పకపోయినట్లైతే, ఎన్నడూ ఆమెతో కూర్చోకుండా దానిని ఆమెకు ముద్దుపెట్టుకొని, కౌగిలించుకొని, ఆ దేశములోనే ఆమె శ్రేష్టమైన వంటకత్తె అని, నీవు ఎరిగియున్న విషయములన్నియూ, ఆమె ఎంత చక్కగాయున్నదో, నీవు ఆమెను ఎంత ప్రేమిస్తున్నావో చెప్పకపోతే ఎలాబీ నీవు దానిని చేయకపోయినట్లైతే, ఆమెకు అది ఎన్నడూ తెలియదు. అదే విధానము నీవు ఆమెను తప్పక ప్రేమిస్తున్నట్లైతే, నీవు దానిని వ్యక్తపర్చుతావు.

ఆ మార్గములోనే మనము దేవునికి చేస్తాము. మనము ఆయనను ప్రేమించినపుడు, మనము దానిని గూర్చి ఆయనకు చెపుతాము. మనము కూర్చొని ఆయనను పొగడుచూ, ఆయనను ఆరాధిస్తాము. మరియు.... చూడండి, ప్రేమ దాని యొద్దకు మనలను నడుపుతుంది. (2కొరంథీ 5:14). (10)

"ఎఫెసు", అనగా భావము పోనిచ్చుట, విశ్రమించుట, "వెనకకు జారిపోవుట", అని దేవుని ద్వారా పిలువబడింది. "వెనుకకు జారిన సంఘము"- దేవుడు మొదటగా వారి క్రియలను, వారి ప్రయాసను, మరియు వారి సహనమును మెచ్చుకొన్నాడు. వారి వెనుకకు జారిన స్థితిని బట్టి, ఇక ఎంతమాత్రము వెలుగును కలిగియుండక పోదుటను బట్టి, వారి యొక్క మొదటి ప్రేమను పోగొట్టు కొన్న కారణమున దేవుడు వారిని గద్దించాడు. ఎఫెసు మోసగించబడిన సంఘము కాదు; అది దానికై అది పరిపూర్ణమైన ప్రేమలో కొనసాగకపోవుట వలన అది తప్పిపోయినది. (ప్రకటన 2:2-6).(11)

"అయినను మొదట నీకుండిన ప్రేమను నీవు వదిలితివని నేను నీమీద తప్పు ఒకటి మోపవలసి యున్నది". దీనిని అర్ధము చేసికొనుటకు నీవు తప్పక గ్రహించవలసినదేమనగా, ఎఫెసులో యున్న అసలైన పరిశుద్ధులతో మాత్రమే ఆత్మ మాట్లాడుటలేదు. ఈ వర్తమానము పూర్తియుగమునకైయున్నది, అది దరిదాపుగా 120 సం॥లతో అంతమైనది. దాని యొక్క వర్తనమానము, అప్పుడు, ఆ పరిధిలోని

అన్ని తరముల కైయున్నది. ఇప్పుడు చరిత్ర దానికై అది పునరావృతమవుతుంది. ఇశ్రాయేలు యొక్క తరములలో, ఒకతరములో మనము ఉజ్జీవమును చూస్తాము, తరువాత తరములో అగ్నిజ్వాలలు చల్లారిపోవుట చూస్తాము. మూడవ ఎ తరములో బహుశా కొంచెము నిప్పురవ్వ మండుచూ ప్రకాశించుచున్నది. కాని నాల్గవ తరములో బహుశా అ అసలైన జ్వాల యొక్క కనీసము ఒక అల్ప సంఖ్య వారైనను లేరు. తరువాత దేవుడు అగ్నిని రాజబెట్టుచున్నాడు. మరియు అదే పద్ధతి తిరిగి పునరావృత్తమగుచున్నది. అది కేవలము సత్యము యొక్క ప్రత్యక్షతయైయున్నది. అదే దేవునికి మనమళ్ళు లేరు, అపొస్తలిక 'వారసత్వము అనునది ఎలా సత్యముకాదో, అలాగునే రక్షణ కూడా సహజజన్మ నుండి ఎంతమాత్రము ఒకరి తరువాత ఒకరికి వారసత్వము కాదు, తె॥త॥ దారుడు, అది వాక్యములో లేదు. నీవు తిరిగి జన్మించిన విశ్వాసులతో నిజముగా ప్రారంభిస్తావు. మరియు తరువాత తరము మార్గముగుండా వచ్చినపుడు, వారు ఇక ఎంత మాత్రము తేటయైన క్రైస్తవులు కాదు.

అయితే వారు సంఘశాఖా సంభంధమైన పేరును, ఇప్పుడుయున్నట్లుగా, బాప్టిష్టులని, మెధడిష్టులని తదితరములుగా తీసుకొన్నారు. వారు అదే ఖచ్చితముగా యై యున్నారు. వారు క్రైస్తవులు కాదు. రక్షించబడుటకు దేవుని యొక్క చిత్తప్రకారము నీవు పుట్టాలి, మనుషుల ఇచ్ఛను బట్టికాదు (యోహాను 3:5-8:1 పేతురు 1:23). అయితే ఈ ప్రజలు మనుషులు ఇచ్ఛను బట్టి కూడుకొని వచ్చుచున్నారు. వారిలో కొందరు దేవునితో సరిగ్గాలేరని నేను చెప్పును. ఒక్క నిమిషము కొరకు కూడా నేను దానిని చెప్పను. అయితే అసలైన అగ్ని చనిపోయినది. వారు ఇక ఎంతమాత్రము ఒక్కటికాదు.

దేవుని సంతోషపర్చవలెనను తీవ్రమైన వాంచ, ఆయన వాక్యమును ఎరుగుట కొరకైన ఉధ్వేగము, ఆత్మను చేరుకొన వలెనని మొరపెట్టుట, గతించిపోయినదై, సంఘము దేవుని యొక్క అగ్ని తో మండుటకు బదులుగా, అది చల్లబడిపోయి కొంచెము నామకార్ధ స్థితిలోనికి వెళ్ళినది. అదే ఆ వెనుక ఎఫెసులో సంభవించి యున్నది. వారు కొంచెము నామకార్ధముగా మారిపోయారు. దేవుని పట్ల ఆసక్తి ప్రజలలో చనిపోవుడూ, ప్రజలు దేవుడు వారిని గూర్చి ఎంత శ్రద్ధ కలిగియున్నాడో అను సంగతిని విడిచి పెట్టి, లోకము వారిని గూర్చి ఏమి తలంచుచున్నారో దానిని

గూర్చి వారు శ్రద్ధకలిగియున్నారు. రెండవ తరము ముందుకు వచ్చురుండగా, అది సరిగ్గా ఇశ్రాయేలు వలెయున్నది. వారు ఇతర దేశస్థుల వలె వారికి రాజు కావాలని పట్టుపట్టారు. అయితే ఎలాగైనా వారు దానిని చేశారు. అది సంఘము యొక్క చరిత్రయై యున్నది. అది దేవుని యొక్క మర్యాధను పాటించుటకు బదులుగా, ఎక్కువ లోక సంభంధమైన మర్యాధను గూర్చి ఆలోచించసాగింది, చివరకు త్వరలోనే వారు చేయు కార్యములను " మానివేసి, మీరు చూడండి. వారు ప్రారంభములో చేయని వాటిని వారు చేయుట ప్రారంభించారు. వారు వారి యొక్క వస్త్రధారణను మార్చివేశారు. వారి ప్రవర్తన, వారి వైఖరి మారిపోయింది. వారు సడలిపోయారు. అదే "ఎఫెసు", అనగాభావము : సడలిపోవుట. ప్రక్కకు వెళ్ళిపోవుట,

ఉజ్జీవము యొక్క చక్రము మరియు మరణము ఎన్నడూ తప్పిపోలేదు. నీవు చేయవలసినదల్లా ఆత్మయొక్క ఆ గత కదలికను నీవు జ్ఞాపకము చేసుకొంటే, అప్పుడు స్త్రీ పురుషులు క్రైస్తవుల వలె వస్త్రధారణ చేసియున్నారు. సంఘమునకు వెళ్ళియున్నారు. రాత్రంతా ప్రార్ధించియున్నారు. వీధులలోనికి సువార్తను తీసుకొని వెళ్ళి, ఆత్మ ప్రత్యక్షతల పట్ల సిగ్గుపడలేదు. వారు వారి యొక్క మృతమైన సంఘములను విడిచిపెట్టి గృహములలో లేక పాత కొట్లలలో దేవునిని ఆరాధించారు. వారు యధార్ధతను కలిగియున్నారు. అయితే కొద్దికాలమే పట్టింది, చివరకు వారు తగినంతగా డబ్బును సంపాదించి చక్కని క్రొత్త సంఘములను కట్టారు. వారు వారికైవారు దేవునికి పాటలు పాడుటకు బదులుగా పాటలుపాడు బృందములను ఏర్పరచారు. వారు పాటల బృందములో గౌనులు వేసుకొన్నారు. వారు ఒక కదలికను సంస్థాగతము చేసి దానిని ఒక మనిషి ద్వారా నడిపారు. త్వరలోనే వారు చదువకూడని పుస్తకములను వారు చదువుట ప్రారంభించారు. వారు ఇనుప ఊచలను క్రిందికి పోనిచ్చి మేకలు లోనికి వచ్చి దానిని స్వాధీనపర్చుకొనునట్లు చేశారు. సంతోషపు ధ్వని గతించిపోయింది. ఆత్మయొక్క స్వేచ్ఛ గతించిపోయింది. ఓ, వారు కేవలము ఒక రూపమును ఉంచారు. అయితే అగ్ని చల్లారిపోయింది. మరియు భూడిద యొక్క నలుపు మాత్రమే దరిదాపుగా నిలిచియుంది.

దేవుని యొక్క ప్రేమ ఏమైయున్నదో యోహాను గ్రహించియున్నాడు. సంఘము దాని యొక్క మొదటి ప్రేమను పోగొట్టుకొనుచుండగా, ఆ గొప్ప ప్రేమ యొక్క

అపొస్తులుడు నిశ్చయముగా దానిని చూశాడు. 1యోహాను 5:3 లో, అతడు అన్నాడు. "మనమాయన 'ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట" (ఆయన వాక్యము), వాక్యము నుండి ఒక చిన్న తప్పటడుగు, అది క్రీస్తునుండి నిన్ను దూరముగా తీసివేస్తుంది. ప్రజలంటారు, మేము దేవునిని ప్రేమిస్తాము. మేము సంఘమునకు వెళతాము, వారు పాటలు సహితము పాడి కేకలు వేసి " ఆనందించి, ఒక గొప్ప ఉద్రేక పూర్వకమైన సమయమును కలిగియుంటారు. కాని అదంతయూ సమాప్తమైనపుడు, వారు ఆవాక్యములో యున్నారేమో దానిలో నడుస్తున్నారేమో, దానిలో జీవిస్తున్నారేమో గమనించిచూడండి. ఆ ఇతర అనుభవములు గుండా వారు వెళ్ళి, అప్పుడు వారు ఆ వాక్యములో నడువరు. వారు దేవుని ప్రేమిస్తామని చెప్పుతారు. కాని వారి జీవితములు మరొక కథను చెపుతాయి, యోహాను చనిపోకముందు వాటిలో ఎక్కువ వాటిని చూడలేదని నేను ఆశ్చర్యపోతాను, ప్రజలు దేవుని ప్రేమించుచున్నామని చెపుతారు, కాని వారు ఆయన వాక్యమునకు లోబడరు. ఓ, ఎఫెసు సంఘమా, నీకు ఏదో సంభవించింది. ఎవరో వాక్యమునకు ఏదో కలుపుట గాని, లేక తీసివేయుట గాని చేయుచున్నారు. అయితే వారు ఎంత యుక్తిగా. దానిని చేయుచున్నారంటే, నీవు దానిని చూడలేవు. నీవు బయటకు చూడగలుగు నట్లుగా వారు ఎంతో పెద్ద కదలికను తయారు చేయలేదు. అది ముసుగు క్రింద యున్నది, మరియు వారు దానిని తర్కముగుండా మరియు మానవ అవగాహన ద్వారా దానిని తీసుకొనగోరుచున్నారు. నీవు దానిని నిరాకరిస్తే తప్పు. అది ఆలశ్యము కాకమునుపే పెంతికొస్తునకు వెళ్ళుము!

అయితే సాధారణముగా ప్రజలు దేవుని యొక్క హెచ్చరికకు చెవిమొగ్గరు. పవిత్రమైన వాక్యము చుట్టూ నిర్మించబడిన ఉజ్జీవపు అగ్ని ఎంతో అద్భుతమైనది, మరియు ఆత్మ యొక్క ప్రత్యక్షత ఎంతో ధన్యకరమైనది, అప్పుడు ఒక చిన్న భయము ప్రాకుకొంటూ వచ్చి నీ హృదయములో గుసగుసలాడుచూ చెపుతుంది, "మనము కలిగి యున్న ఈ సత్యమును మనము ఎలా కాపాడగలము? ఈ ఉజ్జీవము ముందుకు వెళ్ళుట చూచుటకు మనము ఏమి చేయగలము?". అప్పుడే క్రీస్తు విరోధి ఆత్మలోనికి వచ్చి గుసగుసలాడుతుంది. "చూడు, ఇప్పుడు నీవు సత్యమును కలిగియున్నావు. అది తప్పిపోకుండా చూడు. నీవు దానిని సంస్థగా మార్చి, నీవు నమ్మిన సిద్ధాంతమును

స్థిరపర్చుము. దానినంతా సంఘపుస్తకములో వ్రాయుము", మరియు వారు దానిని చేస్తారు. వారు సంస్థగా చేస్తారు. వారు వాక్యమునకు కలుపుతారు. ఒక తప్పు మాటను హవ్వ తీసుకొని చచ్చిపోయినట్లుగా వారు చనిపోతారు. అది దేవుని యొక్క వాక్యమే జీవమును తెస్తుంది. మరియు మనము వాక్యమును గూర్చి చెప్పేది లెక్కించబడదు. కాని దేవుడు చెప్పేదే లెక్కించబడుతుంది. (12)

అది నాకు సంభవించి యున్నందున, అది నాకు ఎంతో చేసియున్నది, (దేవుని యొక్క ప్రవక్త కాలమను తెరకు అవతల చూసినపుడు). నాకు తెలియదు. నేను అక్కడ ఆలోచించినపుడు, కొన్ని సంతోషకరమైన క్షణములుపాటు నేను అక్కడ నిలబడినపుడు, ఇలా తలంచాను. "అక్కడ రేవు అనునది లేదు". అక్కడ నిన్నలేదు; అక్కడ రోగము లేదుబీ అక్కడ చింతలేదు. అక్కడ కొంచెము సంతోషము కాదు, గాని విస్తారమైన సంతోషమున్నది. అది అంతయూ సంతోషమే. ఓ, మై, నేను అక్కడ నిలబడినపుడు, నేనన్నాను. "ఇది ఏమిటి?" (1) కొరింథీ. 2:9-10).

అస్వరము చెప్పింది, "ఇది పరిపూర్ణమైన ప్రేమ, నీవు ఎన్నడైనా ప్రేమించిన సమస్తము, మరియు ఇప్పుడు నిన్ను ప్రేమించి నీతో యున్న సమస్తమూ ఇక్కడ ఇప్పుడు యున్నది". "యెహోవా ఈలాగు శెలవిచ్చుచున్నాడు. ఆ స్థలములో, నిన్ను ఉంచుటకు అది పరిపూర్ణ ప్రేమను తీసుకొంటుంది, ఏలయనగా అక్కడ యున్నదంతయూ అక్కడ యున్నది. నీవు ఎంత మత భక్తి గల ప్రదర్శనలు చేసినప్పటికి, నీవు ఎంతమంచి పనులు, నీవు ఏమి చేసినప్పటికి లెక్కకాదు, అది ఆ దినమున లెక్కించబడదు. అది పరిపూర్ణమైన ప్రేమను తీసుకొంటుంది.

కాబట్టి నీవు ఏమి చేసినప్పటికి, ఆ ప్రేమ తో నింపబడి, నిన్ను ద్వేషించు వారిని సహితము నీవు ప్రేమించువరకు, నీవు ఎంతగానో దేవుని యొక్క ప్రేమతో నింపబడుము (మత్తయి 5:43-48) (13)

అయితే నేను దానిని చేయలేదని, ఆయన నన్ను నరకానికి పంపుతాడని నేను ఆయనను సేవించుటలేదు. నేను ఆయనను ప్రేమించుచున్నందున నేను ఆయనను సేవించుచున్నాను. నేను ఆయనను సేవించుచున్నాను ఎందుకనగా నాలో ఏదో యున్నది. నీవు బయటకు వెళ్ళి ఇలా అంటే, "మంచిది, నా సంఘము దీనిని

నమ్మనందున నేను దీనిని విడిచిపెట్టాలి”. అప్పుడు నీవు వేషదారి పాత్రను నటించుచున్నావు. అది నిజము. కాని నీవు దానిని ప్రేమించుచున్నందున చేసినట్లైతే, అది దేవునికి ఒక త్యాగమైయున్నది, నీ హృదయములో ఏదో దేవుని యొక్క ప్రేమను, ఈ కార్యములకంటె ఎంతో గొప్పగా చేయుచున్నది. ఇప్పుడు నీవు సరైన మార్గములో వున్నావు. (14)

ఇప్పుడు, మనలో ప్రతి ఒక్కరూ దేవునికి తెలుసు. కాబట్టి ఈ రాత్రి ఆయన వచ్చి, సంఘములో ఆయన ప్రియమైన కుమారుని యొక్క జీవమును తిరిగి ఉత్పత్తి చేయగోరితే, అప్పుడు ఎల్లవేళలా ఆయనను ఎక్కువగా, ఎంతో ఎక్కువుగా ప్రేమిస్తావు. కేవలము ఆయనతో ప్రేమలో పడుము మరియు ఆయనను నీ హృదయములో ఉంచుము. ప్రజలు ఏమి చెపుతారో లెక్కచెయ్యవద్దు. కేవలము ప్రభువైన యేసుతో ప్రేమను కలిగి యుండుము, మరియు ఆయన నిన్ను శాంతి కరమైన పచ్చిక బయళ్ళ యొద్దకు నడిపిస్తాడు. దేవుడు మిమ్ములను దీవించునుగాక, (15)

Reference:

[1] "Israel And The Church, Pt. 1" (53-0325), par. 136
[2] "Abraham" (55-0624), par. 22-23
[3] "The Law Having A Shadow" (54-1203), par. 57-59
[4] "Hear Ye Him" (60-0712), par. 5-7.
[5] "Possessing The Gate Of The Enemy" (64-0322), par. 9-10
[6] "Questions & Answers" (54-0103M), par. 140
[7] "Jehovah Jireh, Part 3" (64-0404), par. 44
[8] "Jehovah Jireh" (59-0417), par. 23
[9] "Do You Now Believe" (55-0610), par. 28-29
[10] "Desperation" (63-0901E), par. 66-69
[11] "The Ephesian Church Age" (60-1205), par. 73
[12] "Ephesian Church Age", CAB pg. 88-89
[13] "Adoption Pt. 4" (60-0522E), par. 89-90, 104
[14] "Questions & Answers" (59-0628E), par. 114
[15] "Healing Line" (53-0907E), par. 4

Spiritual Building-Stone No. 145 from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friedenstr. 69, D-75328 Schömberg, Germany www.biblebelievers.de

There's coming one with a Message that's straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading material, until every predestinated Seed of God has heard II. IBro. Branham in "Conduct-Order-Doctrine", pg. 724]

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) G Konduru,
Krishna Dist, A.P. Pin-521 230. Cell: 96033 51718
(First print: January 2016, 1000 Copies)